అవయవ దానంపై అవగాహన కల్పించాలి


అవగాహన కల్పిస్తున్న జేఏసీ, జైభారత్ ప్రతినిధులు

మన్సూరాబాద్: అవయవదానంపై ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఐ ఆర్గాన్, బాడీ డోనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ (జేఏసీ) కన్వీనర్ గంజి ఈశ్వర్‌లింగ్ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని జైభారత్ కేంద్ర కార్యాలయం అబ్దుల్ గఫార్‌ఖాన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవయవదానంపై జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఐ ఆర్గాన్, బాడీ డోనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యాయం నుంచి ఎల్‌బీనగర్‌లోని డా. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వరకు ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవయవదానం చేసిన కుటుంబాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాంచల్లా, మల్లారెడ్డి, హనుమంతరావు, అరవింద్‌కుమార్, రజనీ, లోక్‌నాథ్, సుధాకర్ బోయ, రాజు, గణేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రచారం చేస్తాం


జెండాను ఆవిష్కరిస్తున్న చంద్రమోహన్

హస్తినాపురం: అంతర్జాతీయ మార్కెట్లో నేడు డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గుతుంటే, మన దేశంలో వాటి ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని దీని ప్రభావం నిత్యావసర వస్తువులపై పడుతుందని రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యుడు ఎం.చంద్రమోహన్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంకాలనీలో మంతాని యాదయ్య, కుంటి గొర్ల రాములు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సీపీఎం నందనవనం శాఖ 9వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరలపై సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి జరిగే ప్రచార కార్యక్రమంలో పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక అవినీతిని చట్టబద్ధం చేసే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల బాండ్‌పేరుతో ప్రైవేట్ కంపెనీలపై ఒత్తిడి చేసి వారి నుంచి డబ్బులు అక్రమంగా వసూలు చేశారని పత్రికలు, మీడియా కోడై కూస్తున్నా దానిపై ప్రధాని మోదీ నోరు మెదపడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరించే ప్రజావ్యతిరేక విదానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కీసరి నర్సిరెడ్డి, ఎల్లయ్య, యాదయ్య, సభ్యులు కమ్మరి రాములు, రవి, లక్ష్మయ్య, గణేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


నాలా పనులు పరిశీలిస్తున్న శ్వేతమధుకర్‌రెడ్డి

సైదాబాద్: డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో కొనసాగుతున్న నాలా పనులను ఆదివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. పనులు పూర్తయ్యే వరకు అధికారులు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తున్నామన్నారు. కాలనీలు, బస్తీలవాసులు కూడా తమ ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల్లో భాగస్వాములై ఎలాంటి అవకతవకలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్పొరేటర్ వెంట జంగం మధుకర్‌రెడ్డి, రాజశేఖర్, అజయ్ ఉన్నారు.

‘ఉద్యమకారులను ప్రోత్సహించాలి’

చాంద్రాయణగుట్ట: రాష్ట్ర సాధనకు పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రోత్సాహం కల్పించాలని బీజేపీ నాయకుడు రాజేందర్ జీ కోరారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో పాత బస్తీలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తాను సైతం పలుమార్లు అరెస్ట్ అయ్యానని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులను గుర్తించి 300 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. అప్పుడే ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కినట్లువుతుందన్నారు.

ఆలయానికి విరాళం



మీర్‌పేట: కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి మీర్‌పేట కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్ ఆదివారం తన కార్యాలయంలో రూ.76వేల విరాళాన్ని ఆలయ ప్రతినిధులకు అందజేశారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా మల్లేశ్ అన్నారు. కార్యక్రమంలో సన్నీళ్ల వెంకటేశ్, ఢిల్లీ వెంకటేశ్, సత్యనారాయణ, సరేందర్, గణేశ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బీడి రెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం రెడ్డి ఉమెన్స్ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జీహెచ్‌ఎంసీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ రాధ ధీరజ్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి దామోదర్‌రెడ్డి, నందికొండ గీతారెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

మన్సూరాబాద్: డివిజన్ పరిధి విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.


సాహితి మహిళా కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు


కార్పొరేటర్లను సన్మానిస్తున్న దృశ్యం


మలక్‌పేట హరిహర క్షేత్రంలో..


శ్రీసాయినగర్‌కాలనీలో లలితా త్రిపుర సుందరీ అలంకరణలో..


అన్నపూర్ణాదేవి అలంకరణలో విజయదుర్గాదేవి


శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో జయదుర్గా మాత

దుర్గమ్మ దర్శనం.. పులకించిన భక్తజనం

నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


లలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో కొత్తపేట శ్రీ ప్రసన్న మహాకాళి అమ్మవారు


జడ్జెస్‌కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


వనస్థలిపురం రాజప్పనగర్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి


చిత్రసీమకాలనీ స్యూవెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు


పెద్దతోటలోని వాగామ్రి మాత మండపంలో పూజల్లో పాల్గొన్న ఆలయ చైర్మన్ అశోక్


అమ్మవారి పూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


కొత్తపేటలో నిర్వహించిన అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్


ఆలయంలో పూజల్లో పాల్గొన్న పటోళ్ల కార్తీక్‌రెడ్డి


అమ్మవారికి పూజలకు హాజరైన కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి


మణిపూర్ కాలనీలో..

8 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం: చింతలకుంట జనప్రియ హోమ్స్‌లోని గోదా పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 8 నుంచి 13 వరకు ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పీవీ.నర్సింహారావు తెలిపారు. ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు



వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు ఇలా..
టమాట రూ. 59, వంకాయ రూ. 40, బెండ రూ. 50, పచ్చిమిర్చి రూ. 18–28, కాకర రూ. 38, బీర రూ. 45, క్యాబేజీ రూ. 19, ఫ్రెంచి బీన్స్ రూ. 90, క్యారెట్ రూ. 43, దొండ రూ. 45–50, చిక్కుడు రూ. 35–50, గోకర రూ. 35, బీట్‌రూట్ రూ. 26, క్యాప్సికం రూ. 70, ఆలు రూ. 38, దోస రూ. 25, సొర రూ. 19, పొట్ల రూ. 28, ఉల్లిగడ్డ రూ. 45, చామగడ్డ రూ. 40. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

చెక్కు అందజేత

మన్సూరాబాద్: డివిజన్‌లోని కాస్మోపాలిటన్ కాలనీకి చెందిన సావిత్రమ్మకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన నుంచి రూ.34, 500 చెక్కును ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు జగదీష్‌యాదవ్ అందజేశారు.

చెరువులో పడి యువకుడి మృతి

రఘునాథపల్లి: పెద్దనాన్నా కుమారుడి దశదిన కర్మ కార్యక్రమానికి వెళ్లి కొత్తపేట అంబేడ్కర్ నగర్‌కు చెందిన గంగాధరి పవన్(28) చెరువులో పడి మృతి చెందిన ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మల్లంపల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బంధువు గంగాధరి శ్రీనివాస్ దశదిన కర్మకు పవన్ హాజరయ్యాడు. కార్యక్రమంఅనంతరం బంధువులతో కలిసి గ్రామంలోని లచ్చము చెరువులోకి స్నానం చేసేందుకు వెళ్లి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో బంధువులు చెరువు వద్దకు వెళ్లి చూడగా పవన్ మృతదేహం చెరువులోని ముళ్ల కంపకు చిక్కుకుని కనిపించింది. మృతుడి తండ్రి అంజయ్య ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటుఎస్సై నరేశ్ తెలిపారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యుడిగా గోపాల్


గోపాల్ ముదిరాజ్‌ను అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

చంపాపేట: రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్య నిర్వాహక సభ్యుడిగా చంపాపేట డివిజన్ మాధవనగర్ కాలనీకి చెందిన గోపాల్ ముదిరాజ్ నియమితులయ్యారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది కరుణాకర్‌రెడ్డి ఆదివారం చంపాపేటలో జరిగిన సమావేశంలో గోపాల్‌కు నియామకపత్రం అందచేసి అభినందనలు తెలిపారు. గోపాల్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన పదవిలో తనను నియమించినందుకు అసోసిమేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, కరుణాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు అన్నారు. జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రవికుమార్, సుధాకర్‌రెడ్డి, రాజు, మహేందర్‌రెడ్డి, చంద్రమోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం

వేర్వేరు ఘటనల్లో ఇద్దరిపై కేసు నమోదు

సైదాబాద్: పెళ్లి చేసుకుంటానని చెప్పి యువతులను మోసం చేసిన వేర్వేరు ఘటనల్లో ఇద్దరిపై కేసు నమోదైన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలీకి చెందిన యువతి (20) నగరానికి వచ్చి షూటింగ్, మోడలింగ్ రంగంలో పనిచేస్తూ సైదాబాద్ కరణ్‌బాగ్‌లో ఉంటుంది. 2021లో ఓ షూటింగ్‌లో యాకత్‌పురాకు చెందిన సయ్యద్ నిహాల్ ఖాద్రీతో పరిచయమైంది. ఆ తర్వాత ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో నాలుగేళ్లుగా శారీరకంగా కలుసుకున్నారు. ఇటీవల సదరు యువతి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయగా నీది వేరే కులమని.. పెళ్లి చేసుకోవడం కుదరని చెప్పడంతో తనను పెళ్లి పేరుతో మోసం చేశాడని సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కోచింగ్ సెంటర్‌లో పరిచయమై..

ఆసిఫ్‌నగర్‌కు చెందిన యువతి (21) 2022లో దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ సెంటర్‌లో కానిస్టేబుల్ పరీక్షల కోచింగ్ తీసుకుంటున్న సమయంలో అక్కడ మహేందర్‌తో పరిచయమైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని లొంగదీసుకున్నాడు. పలుసార్లు ఓయోలో కలుసుకునేవాడు. అతడి కుటుంబ సభ్యులు సైతం ఇరువురికి పెళ్లి చేస్తామని ఒప్పుకున్నారు. అయితే ఇటీవల పెళ్లి ప్రస్తావన తీసుకురాగా అతను ఒప్పుకోవటం లేదని తనను మోసగించిన మహేందర్‌పై చర్యలు తీసుకోవాలని యువతి సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రూ. 4 కోట్ల లోన్ ఇప్పిస్తానని రూ. 6 లక్షల బురిడీ

సైదాబాద్: వ్యవసాయ భూమిపై లోన్‌ఇప్పిస్తానని నమ్మించి ఓ రైతు నుంచి రూ.6 లక్షలతో ఉడాయించిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. షాద్‌నగర్ ఫారూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన రైతు గున్న భీమయ్య (72) ఆర్థిక సమస్యల కారణంగా గ్రామంలోని తన 8 ఎకరాల భూమిపై లోన్ తీసుకోవాలనుకున్నాడు. అందుకోసం తనకు పరిచయమున్న సైదాబాద్ రెడ్డిబస్తీలోని సంగీతను సంప్రదించాడు. ఆమె ద్వారా పరిచయమైన వేము నాయుడు బంజారాహిల్స్‌లోని వీఎస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి భూమి తనఖా పెట్టించి రూ. 4 కోట్లు లోన్ ఇప్పిస్తానని నమ్మించాడు. అందుకు ఖర్చుల కోసం రూ.6 లక్షలు ఇవ్వాలని అడిగాడు. అతని మాటలు నమ్మిన భీమయ్య తన స్నేహితుడి అకౌంట్ నుంచి వేము నాయుడు ఇచ్చిన బ్యాంక్ అకౌంట్‌కు ఆగస్టు 13న రూ. 6 లక్షలు పంపించాడు. ఆ తర్వాత భీమయ్య ఫోన్ చేస్తే వేము నాయుడు స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన భీమయ్య ఆదివారం సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి రిమాండ్

నాగోలు: రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..కడప జిల్లా, ప్రొద్దుటూరు, ఉప్పగు గ్రామానికి చెందిన మునగాల వెంకటపతి స్థానికంగా పిండి మిల్లు వ్యాపారం చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన పట్నం సుబ్బారాయుడు, విస్లావత్ వెంకటేష్‌తో ఎల్‌బీనగర్‌లోని ఎన్టీఆర్‌నగర్‌లో వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ పోలీసులు శనివారం రాత్రి బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్నం సుబ్బారాముడు, విస్లావత్ వెంకటేష్‌ను అరెస్టు చేసి రెండు క్వింటాళ్ల బియాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

రూ. 6 వేల పింఛన్‌ను అమలు చేయాలి

చాదర్‌ఘాట్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అమలు చేయాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ భవనం ప్రాంగణంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటిన దివ్యాంగుల పింఛన్ గురించి ఆలోచించడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమశాఖ ప్రధాన కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించాలన్నారు.

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సువర్ణ పుష్పార్చన, బాలభోగ నివేదన, ఉత్సవ మూర్తులకు అభిషేకం, సూర్య హోమం, సింహ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారికి అష్టదళపాద పద్మార్చన, శ్రీవారి కల్యాణ మహోత్సవం, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డా.జి.వి.రామకృష్ణమూర్తిచే నిత్యజీవితంలో భగవద్గీత ప్రవచనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్లు జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్ కుమార్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, జయసూర్య, అనూప్‌కుమార్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి


చెత్త ఊడుస్తున్న కాలనీవాసులు

నాగోలు: పరిసరాల పరిశుభ్రతకు అందరూ కృషి చేయాలని నాగోలు సాయినగర్‌కాలనీ సౌత్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని రోడ్డు 1, 2లో రోడ్లపై ఉన్న చెత్తను తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు చెత్తను రోడ్లపై వేయకుండా ఇళ్ల వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేష్‌గౌడ్, సుధాకర్, రాము, పరమేశ్వర్‌రెడ్డి, శివకృష్ణ, కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, భరత్, వీరాచారీ, పొన భాస్కర్, రవీందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాములుగౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం


ప్రభుత్వ ఉద్యోగులను సన్మానిస్తున్న కాలనీవాసులు

మన్సూరాబాద్: వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఆదివారం రాక్‌టౌన్ కాలనీ వాసులు సన్మానించారు. కాలనీ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించారు. అనంతరం కాలనీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రప్రకాష్(94)ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మణిపాల్ రెడ్డి, సూర్యనారాయణ, నాగరాజు, మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, భీమిడి మాధవరెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కొండల్ రెడ్డి, నవీన్, రాంచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రహదారిని నిర్మించండి


రహదారిని పరిశీలిస్తున్న నాయకులు

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేటలోని మున్సిపాల్ కాలనీలోని రహదారిని వెంటనే నిర్మించాలని కాంగ్రెస్ నాయకులు బాబు శ్రీనివాస్, చౌకి రవికుమార్ కోరారు. ఆదివారం వారు రహదారిని పరిశీలించి మాట్లాడారు. ఓల్డ్‌మలక్‌పేట మున్సిపాల్ కాలనీలోని పోచమ్మ దేవాలయం ముందు రోడ్డును తవ్విన అధికారులు పునర్ నిర్మించలేదన్నారు. బతుకమ్మ, దసరా పండగలు ఉన్నందున వెంటనే ఈ రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు.

కృతజ్ఞతలు


తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఎల్‌బీనగర్: విశ్వ బ్రాహ్మణుల సమస్యలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చట్ట సభలో ప్రస్తావించినందుకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో క్యూ న్యూస్ కార్యాలయంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొలే జగన్నాథం మాట్లాడుతూ.. విశ్వ బ్రాహ్మణుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు 50 ఏళ్లు నిండిన వారికి రూ.5 వేల పింఛన్ అందజేయాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. కట్టె కోత మిషన్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో లింగాచారి, మురళీధర్ చారి, శ్రీనివాస్ చారి, వీరేష్, లక్ష్మణాచారి, మాధవాచారి, లక్ష్మణచారి ఉన్నారు.